క్లుప్తంగా

చరిత్రను సజీవంగా నిలిపేది ఫొటో

కరీంనగర్‌టౌన్: కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది, చెరగని సాక్ష్యం, గుర్తుండిపోయే జ్ఞాపకం ఫొటో అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు, ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. మన కథలను చెప్పే చిత్రాల శక్తిని గౌరవించే రోజు అన్నారు. ఫొటోగ్రఫీ దినోత్సవం అనేది కళను సూచిస్తుందని, ఇది ఆ క్షణాలను కాలాన్ని స్తంభింపజేస్తుందన్నారు. ఫొటోగ్రాఫర్స్ బంధించే ఫొటోలు ప్రజల జీవన స్థితి గతులను తెలియజేస్తాయని తెలిపారు.

గుర్తుండిపోయే జ్ఞాపకం ఫొటో

చిరస్థాయిగా గుర్తుండిపోయే జ్ఞాపకం ఫొటోయేనని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అద్భుతాలకు నిదర్శనంగా, తరతరాలకు స్ఫూర్తి నిచ్చే చారిత్రక దృశ్యంగా ఫొటో నిలుస్తుందన్నారు. కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫొటో మాత్రమేనన్నారు. ఫొటో చిత్రానికి నిత్య జీవితంలో ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

చొప్పదండి: పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రించవచ్చని ఎస్‌ఐ నరేశ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రతి కాలనీలోని ప్రజలు ముందుకు వచ్చి సహకరించాలని, నేరాల నియంత్రణతో పాటు నేరగాళ్ల జాడ తెలుసుకోవడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయన్నారు. దర్యాప్తు వేగవంతంకు సీసీ కెమెరాలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ప్రయాణికుల భద్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మాజీ జిల్లా సహకార అధికారి ఇంద్రసేనారెడ్డి, నాయకులు గంగరెడ్డి, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీధి విక్రయదారుల ఫుడ్ ఫెస్టివల్

చొప్పదండి: పట్టణంలోని వైశ్య భవన్‌లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం వీధి విక్రయదారుల ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించారు. పట్టణంలోని సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ప్రొడక్టుల మేళా నిర్వహించారు. స్థానిక ప్రజలు హాజరై జూట్ బ్యాగులు, సర్జికల్ మాస్కులు, చేనేత చీరలు, లడ్డూలు, భక్ష్యాలు, పిండి పదార్థాలు, పులిహోర, రాగిజావ, తదితరాలు కొనుగోలు చేశారు. విక్రయదారులు మాట్లాడుతూ శుభ కార్యాలకు తినుబండారాలు ఆర్డర్‌పై సప్లై చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్, టీఎంసీ అనిత, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా తెప్పించాలి

వీణవంక: మండలంలోని చల్లూరు గ్రామంలో యూరియా కోసం రైతులు ఎగబడ్డారు. ఒక్కసారిగా 500 మంది రైతులు రావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. వీణవంక సొసైటీ ఆధ్వర్యంలో 350 బస్తాల యూరియాను తెప్పించారు. ఒక్కో రైతుకు ఆధార్ కార్డు ప్రకారం రెండు బస్తాలను ఇచ్చారు. ఇంకా 300 మందికి పైగా రైతులు పంపిణీ కేంద్రం వద్ద ఉన్నారు. యూరియా లేక అదునుదాటిపోతుందని మిగిలిన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గత్యంతరం లేక 320మంది ఆధార్ కార్డులను సొసైటీ సిబ్బంది తీసుకొని బుధవారం పంపిణీ చేస్తామని రైతులకు నచ్చజెప్పడంతో వెనుదిరిగారు. గతంలో నర్సింగాపూర్ గోదాం వద్ద మాత్రమే యూరియాను పంపిణీ చేసేవారు. 26గ్రామాల రైతులు అక్కడి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశంతో చల్లూరు గ్రామంలో మరో పంపిణీ కేంద్రంను ఏర్పాటు చేశారు. సరిపడా యూరియా తెప్పించాలని రైతులు కోరారు.

వైద్య శిబిరం

జమ్మికుంటరూరల్: మండంలోని నాగంపేటలో వావిలాల పీహెచ్‌సీ డా.కార్తిక్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. 41 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జ్వర పీడితుల రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల, వ్యక్తిగత శుభ్రత పాటించాలని వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్‌ఎంలు శ్రీముఖీ, తిరుమల, కార్యదర్శి అంకూస్, కారోబారు రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిధులు మంజూరుపై హర్షం

రామడుగు: మండలంలోని రంగసాయిపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య ఉందని కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగానే నిధులు మంజూరు చేయడంతో మంగళవారం బోర్‌వెల్ వేశామని కాలనీవాసులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పూజలు చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. నాయకులు కరుణాకర్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాసాచారి, శేఖర్, శ్రీనివాస్, రవి, ప్రశాంత్, మహేష్, శేఖర్ ఉన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం



రామడుగు: మండలంలోని గుండి గ్రామ శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి కల్యాణోత్సవం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, అలంకరణ, విశ్వక్సేన ఆరాధన, కార్యక్రమాలు చేశారు. కల్యాణోత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు కర్ర సత్యప్రసన్న, స్థానిక నాయకులు, భక్తులు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా పల్లకి సేవ



హుజూరాబాద్: పట్టణంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని మంగళవారం శ్రీ కృష్ణుడి పల్లకీ సేవా కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పురవీధుల గుండా స్వామివారి పల్లకీ సేవ కొనసాగింది. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ అధ్యక్షుడు బాణాల రవీందర్‌రెడ్డి, ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి, లక్షెట్టిపేట అధ్యక్షుడు రసబత్తుల రావణ్ రాజు, భక్తులు పాల్గొన్నారు.



ఇల్లందకుంట: మండలంలోని చిన్నకోమటిపల్లి పాత జీపీ భవనం ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి, ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోడలు వర్షపు నీటితో తడిచి కూలిపోయే ప్రమాదం ఉంది. దీంతో అధికారుల ప్రాణాలకు ముప్పు ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ చేయాలని ఉన్నత అధికారులు సూచించినా గ్రామంలో అద్దె భవనం లభించకపోవడంతో ప్రమాదం అని తెలిసిన కార్యకలాపాలు నిర్వహిస్తున్నా. ఒకే గది ఇరుకుగా ఉండటం కూర్చోవడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు. నూతన భవనం మంజూరైనప్పటికీ నిర్మాణపనులు మధ్యలోనే ఆగిపోయాయి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
డీఎల్‌పీవో శ్రీనివార్, హుజూరాబాద్ డివిజన్: సెల్ నం 94905 34412

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

లో లెవల్ కల్వర్టుకు మరమ్మతులు



గన్నేరువరం: మండలంలోని పారువెల్ల నుంచి గన్నేరువరం వెళ్లే ప్రధాన రోడ్డుపై ఉన్న లోలెవల్ కల్వర్టును ఆర్‌అండ్‌బీ ఏఈ సురేశ్ మంగళవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామ పెద్ద చెరువు భారీ స్థాయిలో అలుగు పారడంతో లోలెవల్ కల్వర్టు పైనుంచి వరద ఉప్పొంగి ప్రవహించింది. దీంతో కల్వర్టు ధ్వంసంగా మరమ్మతులు చేపట్టారు. కల్వర్టు కింది భాగంలోని పైపుల్లో నిలిచిన చెత్తచెదారం, ముళ్ల పొదలను తొలగించారు. మళ్లీ వర్షాల కురిసే ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు ఏఈ తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ నర్సయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాములు, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఎల్లాల లచ్చిరెడ్డి, యల్లా శ్రీనివాస్‌రెడ్డి, బద్దం అనంతరెడ్డి, పిట్టల రాములు, యల్లా నర్సింహారెడ్డి, ఈగ అనిల్, ఆశాలు, రాజలింగు, సీహెచ్ తిరుపతి, వెంకటి, ఎం మధు, కొమురయ్య, మంకాల లస్మయ్య, లింగంపల్లి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

23న మండల స్థాయి పోటీలు

ఇల్లందకుంట: మండల స్థాయి పాఠశాలల క్రీడా (ఎస్‌జీఎఫ్) ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి శ్రీరాములు నాయక్ మంగళవారంక ప్రకటనలో తెలిపారు. 23న బాలికలకు, 25న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయి, పోటీలకు 01 జనవరి 2012 అండర్-14, 01 జనవరి 2009 అండర్-17 కలిగియుండాలని, సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో పోటీలు ఉంటాయని, మరిన్ని వివరాలకు మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బి.సత్యానారాయణ ఫిజికల్ డైరెక్టర్ నంబర్ 9440458494 సంప్రదించాలన్నారు.

యూరియా వాడకంలో మెలకువలు పాటించాలి

జమ్మికుంట: రైతులు యూరియా వాడకంలో మెలకువలు పాటించాలని జమ్మికుంట వ్యవసాయ అధికారి (ఏవో) ఖాదర్ హుస్సేన్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా మించి వాడితే పంట రంగుమారి, వ్యాధులు సోకి నష్టం వాటిల్లుతుందని, యూరియా వాడకం తగ్గిస్తే పంట దిగుబడి పేరిగి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ సబ్సిడీ రూ. 2183 తో తయారు అవుతుందని, యూరియాను పొదుపుగా వాడుకోవలని, వ్యవసాయ అధికారుల సూచన మేరకే వాడాలన్నారు. పంట పెరిగిన దశలో నానో యూరియా, పురుగు మందుల్లో కలిపి వాడుకోవచ్చాన్నారు. కాలుష్యం తగ్గించడంలో రైతులు సహకరించాలని కోరారు.

మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యత



మొక్కలు నాటుతున్న కమిషనర్ సమ్మయ్య

హుజూరాబాద్: మొక్కలు నాటిని సంరక్షించడం ప్రతీ ఒక్కరి బాధ్యతని, తద్వారా పచ్చదనం పెరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధి కేసీ క్యాంపులోని జర్నలిస్టు కాలనీలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వంద మొక్కలు నాటిన అనంతరం కమిషనర్ సమ్మయ్య మాట్లాడారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యత బాగుంటుందన్నారు. స్వచ్ఛ హుజూరాబాద్ కార్యక్రమంలో భాగంగా మొక్కలునాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ సెక్రెటరీ కామని రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, ప్రెస్‌క్లబ్ సభ్యులు, విలేకరులు, అధికారులు పాల్గొన్నారు.



పరిసరాలు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

గంగాధర: ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పంచాయతీ సిబ్బందికి సూచించారు. మండలంలోని మధురానగర్ గ్రామ పంచాయతీని మంగళవారం సందర్శించారు. చౌరస్తాలో పారిశుధ్య పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి, పారిశుధ్య సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అంతకు ముందు మధురానగర్ చౌరస్తాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంట ఎంపీడీవో రాము, ఎంపీవో గౌరి రమేశ్, పంచాయతీ కార్యదర్శి అనిల్, కారోబార్ భూపతి, ఇతర సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

జీపీ తనిఖీ చేసిన డీపీవో



మాట్లాడుతున్న డీపీవో జగదీశ్వర్

గంగాధర: మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామ పంచాయతీని మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ఆకస్మికా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయితీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలోని మురుగు కాలువలు, వీధులు శుభ్రం చేయాలని సూచించారు. వెంట ఎంపీవో గౌరి రమేష్ , పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్ కారోబార్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

పీహెచ్‌సీల ఎదుట ఆశా కార్యకర్తల నిరసన



హుజూరాబాద్: ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

హుజూరాబాద్‌రూరల్: పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు మండలంలోని చెల్పూర్ పీహెచ్‌సీ ఎదుట మంగళవారం ధర్నా చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు జూలై నెల జీతాలు ఇప్పటి వరకు అందలేదని, గతంలో ఇచ్చినట్లుగా ఒకటో తేదీన జీతాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. జీతాలు రాకపోవడంతో ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే ఇరవై ఏళ్లుగా పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు రూ.18 వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. తమ న్యాయపరమైన హామీలను నెరవేర్చాలని కోరుతూ 25న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు పిలుపునిచ్చామని, కమిషనర్ కార్యాలయ ముట్టడి చేస్తామన్నారు. ధర్నాలో ఆశ యూనియన్ మండల అధ్యక్షురాలు లత, నాయకురాళ్లు పుష్పలత, రమాదేవి, సుజాత, అరుణ తదితరులు పాల్గొన్నారు.



చిగురుమామిడి పీహెచ్‌సీ ఎదుట

చిగురుమామిడి: చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా కార్యకర్తలు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ నిరసన తెలపారు. దాదాపు 40 నిమిషాల పాటు నినాదాలు చేశారు. ఆశా కార్యకర్తల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మారెల్ల శ్రీలత మాట్లాడుతూ.. జూలై నెల వేతనాలు ఇప్పటి వరకు చెల్లించకపోవడంతో ఆశా కార్యకర్తలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇరవై ఏళ్లుగా పనిచేస్తున్న వారికి నికర వేతనం కింద 18 వేలు ప్రతి నెలా చెల్లించాలని కోరారు. పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆమే ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎంఎల్‌హెచ్‌పీ సంతోష్‌కు వినతిపత్రం అందించారు. నిరసనలో ఆశా కార్యకర్తల సంఘం మండల శాఖ అధ్యక్షురాలు నాగెల్లి పద్మ, మండల కార్యదర్శి బోయిని ప్రియాంక, నాయకురాల్లు కల్పన, అంజలి, లక్ష్మి, సునీత, సుజాత, సరోజన గ్రామాల్లో పనిచేస్తున్న కార్యకర్తలు హాజరయ్యారు.

బీమా చెక్కు అందజేత

గంగాధర: మండలంలోని ర్యాలపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు తెట్టె ఎల్లయ్య ప్రమాదవశాత్తు మృతి చెందగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల కోసం అమలు చేస్తున్న ప్రమాద బీమా పథకం ద్వార మంజూరైన రూ.లక్షల చెక్కును భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారయణ మృతుడి కుటుంబానికి అందజేశారు. గ్రామంలోని పలువురు భవన నిర్మాణ కార్మికులు బీఎంఎస్ కార్మిక సంఘంలో చేరి సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు న్యాలకొండ అనిల్‌రావు, భవన నిర్మాణ సంఘం నాయకులు మొగిలపాలెం తిరుపతి, గరిగంటి తిరుపతి, లావణ్య, కమలాకర్, ఉమ, తెట్టె కనుకయ్య, వజ్రవ్వ, మంజుల, మహిత పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఇల్లందకుంట: మండల ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ సంఘం సభ్యులు మంగళవారం మండల కేంద్రంలో సమావేశమయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా కాశీనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా గోపాల్‌రావు, ప్రధానకార్యదర్శిగా రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌రావు, కోశాధికారి భాస్కర్, సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని గౌరవ అధ్యక్షుడు కాశినాథం తెలిపారు.

వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం

హుజూరాబాద్/చొప్పదండి/గన్నేరువరం/ఇల్లందకుంట/జమ్మికుంట/శంకరపట్నం: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో మంగళవారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. జ్ఞాపకాలను గుర్తు చేసేదే ఫొటోలు మాత్రమేనని అన్నారు.

దిష్టిబొమ్మ దహనం



జమ్మికుంట: పట్టణంలోని ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ దిష్టిబొమ్మను ఎన్ఎస్‌యూఐ నాయకులు మంగళవారం దహనం చేశారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల విడుదల చేసిన కొత్త చరిత్ర మాడ్యూల్‌లో దేశ చరిత్రను వక్రీకరించి, పాక్షికంగా చూపించడం విద్యార్థులను, సమాజాన్ని తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. దేశ చరిత్రలో వాస్తవాలను మాత్రమే బోధించాలని, ఏ రాజకీయ పార్టీ సిద్ధాంతాలను బలవంతంగా రుద్దకుడన్నారు. తప్పుడు ప్రచారంతో విద్యార్థుల ఆలోచనలను కట్టడి చేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటున్నాయని ఆరోపించారు. వక్రీకృత మాడ్యూల్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అజ్మత్, సమీర్, జియుల్ అలి, చరణ్, బబ్లు, శ్రీనాథ్, కిరణ్, సురేష్, అనిల్, రాజేశ్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరణ

హుజూరాబాద్: వరంగల్ అంబేద్కర్ భవన్‌లో ఈనెల 24న ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నిర్వహించే సభను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు.పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. వరంగల్ సభ ద్వారా 'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలని, పోలీస్ క్యాంపులు ఎత్తి వేయాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, న్యాయవాదులు రాజు, కుమారస్వామి, రమేష్, ప్రజాసంఘాల నాయకులు బాబు, రవీందర్, సింగ్, ప్రభాకర్, సత్తిరెడ్డి, సదానందం, మహేందర్‌రెడ్డి, మల్లగౌడ్, అంజన్న, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



సభ్యత్వం ఇస్తున్న తిరుపతిరావు

చిగురుమామిడి: ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ డీఏలు అందించాలని టీపీయూఎస్ (తపస్) జిల్లా ప్రధానకార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు కోరారు. సోమవారం మండలంలోని చిన్నముల్కనూర్, రామంచ, ముదిమాణిక్యం, ఇందుర్తి, నవాబుపేట, సుందరగిరి, బొమ్మనపల్లి, రేకొండ, కొండాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొటున్న సమస్యలను తెలుసుకుంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆదర్శపాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదు నెలలుగా వేతనాలు అందడంలేదని ప్రభుత్వం తక్షణమే వేతనాలు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర వ్యాప్తంగా పదివేల హెచ్‌ఎం పోస్టులను భర్తీచేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ ఊసేత్తడంలేదన్నారు. ప్రభుత్వం కోర్టు కేసులను ఎత్తివేసి ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని తపస్ డిమాండ్ చేస్తుందన్నారు. సభ్యత్వ నమోదులో జిల్లా ఉపాధ్యక్షుడు బూట్ల పవన్‌కుమార్, జిల్లా కోశాధికారి వినయరాజు, చిగురుమామిడి మండల అధ్యక్షుడు బోనగంటి లచ్చయ్య, ధ్యానపల్లి శ్రీకాంతరావు, ముక్తిప్రసాద్, ఆనంద్, లక్ష్మణ్‌రావు పలువురు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లు వృథా చేయొద్దు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ నీళ్లు వృథా చేయొద్దని పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడారు. అవసరం మేరకు నీరు నిల్వ చేసుకొని, నల్లాకు మూత బిగించాలన్నారు. ప్రజలు నీళ్లు పట్టుకున్న తర్వాత డ్రైనేజీలో పైపు వేస్తున్నారని, దీంతో అధిక స్పీడ్‌తో వచ్చే మిషన్ భగీరథ నీరు రివర్స్ పంపింగ్‌తో పైపుల్లోకి డ్రైనేజీ నీళ్లు వెళ్లి నిల్వ ఏర్పడి తర్వాత మళ్లీ మురుగునీరుతో కలిపి మిషన్ భగీరథ నీళ్లు వస్తాయని, ఆనీటితో రోగాలు వచ్చే ఆస్కారం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ట్యాప్‌లకు క్యాప్‌లు బిగించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకండా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఇంటి చుట్టూ పరిసరాల్లో చెత్తాచెదారం, వాడిన కొబ్బరి బొండాలు, టైర్లు లేకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పలువురికి డాక్టరేట్

సైదాపూర్: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామానికి చెందిన వేముల రమేశ్ ఉస్మానియా యూనివర్సిటీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ చేతుల మీదుగా మంగళవారం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రమేష్ వరంగల్‌లో న్యాయవాదిగా పనిచేస్తూ, టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టీఐ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నాడు. ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆయనకు యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో పట్టా ప్రదానం చేశారు. వేముల రమేష్ కుటుంబంలో అందరూ ఉన్నత విద్యావంతులే కావడం విశేషం. అందులో రమేశ్ పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందడం పట్ల మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన కాడె శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఉస్మానియా యూనివర్శటీ 84వ స్నాతకోత్సవం సందర్భంగా మంగళవారం ఉస్మానియా యూనివర్శటీ డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ దాసరి చెన్నప్ప ఆధ్వర్యంలో ఏ స్టడీ ఆన్ ఇఫాక్ట్ ఆఫ్ షెడ్యుల్ క్యాస్ట్ సబ్‌ప్లాన్ ఆన్ బెనిఫిషర్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన నిర్వహించి గ్రంథం సమర్పించినందుకు పీహెచ్‌డీ పట్టా యూనివర్శటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో అందజేశారు. ఉస్మానియా యూనివర్శటీ వైస్ చాన్సలర్ కుమార్ పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండలంలోని వేగురుపల్లి గ్రామానికి చెందిన స్కందకాశీ మానస శాతవాహన యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేసింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ సరసిజా పర్యవేక్షణలో గ్రీన్ సింథసిస్ ఆఫ్ నోవెల్ హెటిరోసైక్లిక్ లైబ్రరి అండ్ థియరీ ఆంటీమైక్రోబియల్ ఆక్టివిటీ అంశంపై పరిశోధన చేసింది. విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎక్జామినేషన్ డాక్టర్ బి.సురేష్ కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకుంది.



డాక్టరేట్ అందుకుంటున్న శ్రీనివాస్



డాక్టరేట్ అందుకుంటున్న గోల్డి బల్బీర్ కౌర్

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో పరిశోధక విద్యార్థిని కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన గోల్డి బల్బీర్ కౌర్ డాక్టరేట్ అందుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ పర్యవేక్షణలో «ద ఇమేజ్ ఆఫ్ న్యూ ఉమెన్ స్టడీ ఆఫ్ శోభాడే-సెలెక్ట్ నావెల్స్» అనే అంశంపై బల్బీర్ కౌర్ పరిశోధన పూర్తిచేసి సిద్ధాంత గ్రంథం సమర్పించారు. మంగళవారం నిర్వహించిన బహిరంగ మౌఖిక పరీక్షకు ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) ప్రొఫెసర్ జి.తిరుపతి కుమార్ ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా వ్యవహరించారు. పరిశోధకురాలిని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ లావణ్య, ఆంగ్ల విభాగాధిపతి కేవీ రమణచారి, బీవోఎస్ చైర్మన్ పి.సమత, అధ్యాపకులు జోత్స్న, ఎస్.స్వామిరావు, విద్యార్థులు పాల్గొన్నారు.